క్లుప్తంగా

'కౌశిక్‌రెడ్డిపై కేసులు అన్యాయం'

గంగాధర: రాష్ట్రంలో ప్రజాపాలనకు బదులుగా పోలీసుల పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గంగాధర మండలం బూరుగుపల్లిలో విలేకర్లతో మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో ఏపార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను ప్రశ్నిస్తే సమాధానం చెప్పుకోలేని దుస్థితి ఉందని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలని నిలదీయడం సరైనదేనని, ప్రశ్నించినందుకు కౌశిక్‌రెడ్డిపై కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్‌ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని ఖండించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడమేనా, ఇలాంటి సంఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు.

కేసు నమోదు

జమ్మికుంట: వ్యవసాయబావి నీటి వినియోగం విషయంలో దాడి చేసిన ముగ్గురిపై సోమవారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ల్యాదల్ల నర్సయ్య, సతీష్‌కు పొత్తుల వ్యవసాయబావి ఉంది. నీటి పారకం గూర్చి అన్నదమ్ముల మధ్య వివాదం జరుగుతోంది. నర్సయ్య, భార్య స్రవంతి, కుమారుడు వెంకటేశ్ బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డారని సతీష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

షార్ట్‌ఫిల్మ్‌లను ఆదరించండి

మానకొండూర్‌రూరల్: షార్ట్ ఫిల్మ్‌లను ప్రజలు ఆదరించాలని షార్ట్ ఫిల్మ్‌ల నిర్మాత ఆరుట్ల రమేశ్ అన్నారు. మండలంలోని కొండపల్కలలో సోమవారం సంక్రాంతి పండక్కి సంబంధించిన లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మయూకాక్షి, శ్యామక్, నటీనటులు పోశవ్వ, భాస్కర్, శంకర్, అభిలేశ్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి

వీణవంక: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.రెండ లక్షల రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని బీఆర్‌ఎస్ మండల నాయకుడు కలకొండ మధుకర్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో సోమవారం మాట్లాడారు. అర్హులైన రైతులకే రుణమాఫీ కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, ఎంతో మంది రైతులు రుణమాఫీ కాకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని, యాసంగి సీజన్ ప్రారంభమైనా ఇప్పటి వరకు రైతుభరోసా ఇవ్వలేదని, కాలయాపనతో సరిపుచ్చుకోవడం సరికాదన్నారు. ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం అందజేత

వీణవంక: మిత్రుడి కుమారుడి చికిత్సకు స్నేహితులు అండగా నిలిచారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989–90 పదో తరగతికి చెందిన రామస్వామి కుమారుడు సాత్విక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న స్నేహితులు సాత్విక్‌ను పరామర్శించి రూ.యాభైవేలు అందించారు. ఎవరికి ఆపద వచ్చినా తమవంతుగా అందరం కలిసి సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్యాంసుందర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, కొండాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొండకు ఎడ్లబండ్లు

శంకరపట్నం: కొంతకొండ జాతరకు మండలంలోని కరీంపేట గ్రామం నుంచి సోమవారం రాత్రి భక్తులు ఎడ్లబండ్లపై బయలుదేరారు. డప్పుచప్పుళ్ల మధ్య, కాగడ వెలుగుల్లో జాతరకు వెళ్తుండగా మహిళలు మంగళహారతులు ఇచ్చారు.

మంద జగన్నాథంకు నివాళి



చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి పట్ల పట్టణంలో ప్రజాసంఘాల నాయకులు సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల నాయకులు రామచంద్రం, వెంకటరాజం, శేఖర్, రత్నం, ఎంఎస్పీ నాయకులు వసంత్, రాజేందర్, ప్రభాకర్, వెంకన్న, రామ్ రాజేశ్వర్, ప్రవీణ్, సమ్మయ్య, కొమరయ్య పాల్గొన్నారు.

కొండచిలువ ప్రత్యక్షం

గన్నేరువరం: పారువెల్ల గ్రామంలో కొండచిలువ ప్రత్యక్షమైంది. వరికోలు శ్రీనివాస్ కుమారుడు గిరిధర్ మిత్రులతో కలిసి సోమవారం రాత్రి ఇంటి ఎదుట చలిమంట వేయగా చెట్ల పొదల నుంచి కొండచిలువ ఇంటి వైపు వస్తుండాన్ని గమనించాడు. కేకలు వేస్తూ తండ్రి శ్రీనివాస్‌కు సమాచారం అందించాడు. వెంటనే గ్రామస్తులతో కలిసి కొండచిలువను చంపేశారు. గ్రామంలోకి కొండచిలువలు రాలేదని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



జమ్మికుంట: భోగి మంటలు వేస్తున్న పట్టణ ప్రజలు



హుజూరాబాద్‌లో..



గన్నేరువరం: ఖాసీంపేటలో ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు

భోగి మంటలు.. ముగ్గుల పోటీలు

జమ్మికుంట: పట్టణం, మండలంలోని గ్రామాల్లో సోమవారం భోగి పండుగను ప్రజలు సంబురంగా జరుపుకున్నారు. భోగి మంటలతోపాటు మహిళలు, యువతులు ఇంటి ఎదుట రంగవల్లులు, గొబ్బెమ్మలు పెట్టారు. వేద పండితులు డింగరి కృష్ణమాచార్యులు పండుగ ప్రాధాన్యతను వివరించారు. ఆయా గ్రామాల ప్రజలు భోగి పండుగను అనందోత్సవాలతో జరుపుకున్నారు.

హుజూరాబాద్: పట్టణం, మండలంలో భోగి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఆయా వాడల్లోని ప్రజలు కూడళ్ల వద్ద భోగి మంటలు ఏర్పాటు చేశారు. పండుగ వేళ ప్రతి ఇల్లు రంగురంగుల ముగ్గులతో కళకళలాడాయి. అనంతరం దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గన్నేరువరం: మండలంలోని గ్రామాల్లో భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్‌లో పాల కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి బహుమతులు అందించారు. గ్రామంలోని న్యూ యువక్రాంతి యూత్‌క్లబ్ సభ్యులు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు.

గన్నేరువరం: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గంప నర్సమ్మనాంపల్లి స్మారకార్థం మాజీ సర్పంచ్ గంప మల్లీశ్వరీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో ఖాసీంపేటలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రమణారెడ్డి, మధు, శ్రీకాంత్, అనిల్, వెంకట్‌రెడ్డి రవీందర్, సతీశ్‌రెడ్డి, లక్ష్మణ్, మల్లయ్య, సంపత్‌కుమార్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లోని ఓ కాలనీలో భోగి మంటలు



చొప్పదండి: ముగ్గుల పోటీల్లో మహిళలు



జమ్మికుంట: సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసే ముగ్గు వేస్తున్న మహిళ

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



జమ్మికుంట: అవగాహన కల్పిస్తున్న టౌన్ సీఐ రవి



తాడికల్‌లో ఎస్సై రవి...

జమ్మికుంట: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో రోడ్డు భద్రతా, ప్రమాదాలపై టౌన్ సీఐ వరగంటి రవి వాహనదారులు, ప్రయాణికులకు సోమవారం అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనం ఇన్సూరెన్స్, పేపర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

శంకరపట్నం: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కేశవపట్నం ఎస్సై రవి సూచించారు. మండలంలోని తాడికల్ గ్రామంలో సోమవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆటోడ్రైవర్లు, ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పించారు. మైనర్, త్రిపుల్ డ్రైవింగ్ ప్రమాదకరమని వాహనదారులు డాక్యుమెంట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను కలిగి ఉండాలన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

హుజూరాబాద్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వ్యవహరించిన తీరును నిరసిస్తూ సోమవారం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఎమ్మెల్యే పదవిలో ఉండి మరో ఎమ్మెల్యేపై వ్యవహరించిన తీరును సభ్య సమాజం గమనిస్తోందని, హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు కౌశిక్‌రెడ్డికి సరైన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. కౌశిక్‌రెడ్డి తీరుపై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరుతూ హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుచేసిన వారిలో పట్టణ అధ్యక్షుడు తిరుపతి, మండలాధ్యక్షుడు కిరణ్, హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, మహిళా అధ్యక్షురాలు లావణ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్ కిరణ్‌రెడ్డి, సదానందం, తిరుపతి, బాబు, నరేశ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అప్సర్, నాయకులు బాబు, నరేష్, కిరణ్, పోచయ్య, నరసింహారెడ్డి, చాంద్‌పాషా, ఖాలీద్, శ్రీను తదితరులున్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఉద్యాన ఉత్సవంలో రైతులు



శంకరపట్నం: మండలంలోని రైతులు సోమవారం రాజ్‌భవనలో జరిగిన ఉద్యాన ఉత్సవంలో పాల్గొన్నారని ఏఈవో రాజ్‌కుమార్ తెలిపారు. ఉద్యాన పంటల పెంపకం చేపట్టేందుకు రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన ఉద్యాన ఉత్సవంలో వివిధ రకాల ఉద్యాన మొక్కలను రైతులు పరిశీలించారు.

నేత్రదానంపై అవగాహన

జమ్మికుంట: పట్టణంలోని ఎంప్లాయీస్‌కాలనీకి చెందిన పున్నం సరళ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా సదాశయ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో సంస్మరణ సభ, నేత్ర, అవయవదానంపై సోమవారం అవగాహన కల్పించారు. నేత్రదానంకు సహకరించిన ఆమె కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి జ్ఞాపిక అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

రామడుగు: హలో మాదిగ చలో హైదరాబాద్‌ను మాదిగలు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, కళా బృందం రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 7న కార్యక్రమం నిర్వహించనున్నామని మండల కేంద్రంలో సోమవారం వేల గొంతుకలు లక్షల డప్పుల కార్యక్రమంలో భాగంగా కళాబృందం రథయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తడగొండ శంకర్, నాయకులు కొత్త రాజన్న, చిలుముల రాజయ్య, వరలక్ష్మీ, నాగి శేఖర్, అనిల్, హన్మయ్య, అంజయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్‌లో సోమవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఐదుగురికి చెక్కులు అందించామని కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గజ్జల రాములు, బూస చంద్రయ్య, సాంబారి బాబు, మర్రి రాజుయాదవ్, జంగ శేఖర్, మర్రి శ్రీనివాస్, బరిగెల మధూకర్, ఇరుకుల్ల ఆనంద్, సాయిలు, కయ్యం మల్లయ్య పలువురు పాల్గొన్నారు.

జెర్సీల అందజేత

రామడుగు: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రామడుగు ప్రీమియర్ లీగ్ సీజన్ –4 పోటీల్లో పాల్గొంటున్న రామడుగు రన్ రైడర్స్ ఆర్‌ఆర్‌ఆర్ –11 క్రీడాకారులకు గ్రామానికి చెందిన తోట కృష్ణ సోమవారం జెర్సీలు అందజేశారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

పొరండ్లలో విషాదం

తిమ్మాపూర్: గోదావరిఖనిలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం మండలంలోని పొరండ్లలో విషాదం నింపింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు...పొరండ్లకు చెందిన కిన్నెర సతీశ్ (32) గోదావరిఖనిలో 30 ఏళ్లుగా నివాసం ఉంటున్నాడు. తండ్రి సింగరేణి ఉద్యోగం చేసి మృతిచెందడంతో వారసత్వం కింద సతీశ్‌కు ఉద్యోగం వచ్చింది. సతీశ్ ఉద్యోగంలో చేరక ముందు డీజే నిర్వహించేవాడు. ప్రస్తుతం డీజేతోపాటు జీడీకే–11 ఇంక్లయిన్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సతీశ్ భార్య శతకీర్తి, 11 నెలల బాబు, అతని సోదరి అనూష, బావ సతీశ్‌తో కలిసి కారులో హైదరాబాద్ నుంచి సాయంత్రం పొరండ్లకు చేరుకున్నారు. సోమవారం మార్నింగ్ షిఫ్ట్ డ్యూటీ ఉందని రాత్రి గంటల తర్వాత గోదావరిఖనికి బయల్దేరారు. ఆగి ఉన్న లారీని వేగంగా ఢీ కొట్టడంతో సతీష్ అక్కడికక్కడే మృతిచెందగా భార్య, సోదరి, బావ, పదకొండు నెలల కొడుకు సాత్విక్ తీవ్రంగా గాయ పడ్డారు. సతీశ్ భార్య పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్ తరలించారు. సాత్విక్‌చికిత్స పొందుతూ మృతిచెందాడు. తండ్రి, కొడుకుల మృతదేహాలను పొరండ్లకు తీసుకువచ్చారు. సతీశ్ పెద్ద కుమారుడి(ఎనిమిదేళ్ల)తో అంత్యక్రియలు పూర్తి చేయించారు. రాత్రి గ్రామానికి వచ్చిన సతీశ్, అతని కొడకు సాత్విక్ తెల్లారి విగత జీవులుగా రావడంతో గ్రామంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. పండుగ పూట రోడ్డు ప్రమాదం అందరినీ కన్నీరుపెట్టించింది.



పదకొండు నెలల బాలుడి మృతదేహాన్ని చేతుల మీదుగా మోసుకెళ్తున్న బంధువులు



ఇల్లందకుంట: తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు



ఇల్లందకుంట: కల్యాణానికి హాజరైన భక్తులు



చిగురుమామిడి: సుందరగిరిలో..

కల్యాణం.. కమనీయం

హుజూరాబాద్: పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గోదా రంగనాథస్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జమ్మికుంట: పట్టణంలోని వెంకటాద్రినగర్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీభగవద్గీత జ్ఞాన మందిరంలో గోదారంగనాథస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణామాచార్యులు, వేణుగోపాలచార్యులు గోదాదేవి, రంగనాథస్వామిని పట్టువస్త్రాలతో అలంకరించి, వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణం తిలకించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో గోదా రంగనాయకుల కల్యాణం ఇన్‌చార్జి ఆలయ కార్యనిర్వాహక అధికారి కందుల సుధాకర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శేషం రామాచార్యులు , వంశీధరాచార్యుల వేదమంత్రాల మధ్య కల్యాణం నిర్వహించారు. వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

రామడుగు: మండలంలోని వెలిచాల శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో గోదాదేవిరంగనాథులస్వామి కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. కార్యక్రమాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపారు. రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, దేవాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ కవిత, మాజీ సర్పంచ్ సరోజన భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి రంగనాయకస్వామి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ఆరెపల్లి హనుమాన్ కోలాట బృందం ఆటపాటల మధ్య పల్లకి సేవ నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులు ఒడిబియ్యం, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. శేషం నర్సింహాచార్యులు, నవీనాచార్యులు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శంకరయ్య, ఆలయ ఈఓ రాజ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ కవిత, డైరెక్టర్లు గ రాజయ్య, లచ్చిరెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్, బి వీరేశం పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో గోదాదేవిరంగనాయకుల కల్యాణం ఆలయఅర్చకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. మండలంలోని కేశవపట్నం మఠంలో గోదారంగనాథస్వామి కల్యాణం వేదపండితులు ఘనంగా జరిపించారు.



హుజూరాబాద్‌లో...



వెలిచాల శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో..



జమ్మికుంట: కల్యాణం తిలకిస్తున్న భక్తులు

సన్మానం



సన్మానిస్తున్న దేవునూరి శ్రీనివాస్

వీణవంక: తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం వీణవంకకు వచ్చిన సందర్భంగా జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్ ఇటీవల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టీజీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సగర, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలానికి చెందిన రొడ్డ యాదగిరి ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఈఈగా ప్రమోషన్ పొంది బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన యూత్ సభ్యులు సోమవారం ఆయనను శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు ఆంజనేయులు, శంకర్, సంపత్, కొమురయ్య, లక్ష్మయ్య, వినోద్, సురేశ్, షానవాజ్, బాపుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



ఈఈ యాదగిరిని సన్మానిస్తున్న యూత్ సభ్యులు

నియామకం



రావుల వేణు

హుజూరాబాద్: బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా రావుల వేణును నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వేణు మాట్లాడుతూ....పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నియమాకానికి సహకరించిన కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



తిమ్మాపూర్ ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై వివేక్

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తిమ్మాపూర్: మండల కేంద్రంలో సోమవారం తిమ్మాపూర్ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) పోటీలను ఎల్‌ఎండీ ఎస్‌ఐ వివేక్ ప్రారంభించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మాతంగి కాంతమ్మ, మల్లయ్య స్మారకార్థం మాతంగి శంకర్ టోర్నీ నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... యువత చెడు వ్యసానాలకు బానిసకావొద్దని చదువు, ఆటలపై దృష్టి పెట్టాలన్నారు. లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. పోటీలు రెండు రోజులు కొనసాగుతాయని శంకర్ తెలపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుంద్ర రాజయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు పోలు రాము, రమేశ్, ఆర్గనైజర్లు బొర్ర వంశీ, చిలుకూరు అనిల్, పోతురాజు దేవేందర్‌తో పాటు టోర్నమెంట్‌లో పాల్గొన్న ఆరు టీంల కెప్టెన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మన్నెంపల్లిలో నిత్యావసర సరుకులు పంపిణీ

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లిలో ఆదివారం డీ–4 కెనాల్‌కు గండి పడడంతో పలువురి ఇళ్లలోకి నీరు చేరింది. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు 30 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి పది కేజీల చొప్పున సన్నబియ్యం, ఆయిల్, పెసరపప్పు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్‌ఎల్.గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వమని ఏ ఆపదనైనా తీర్చగలుగుతుందని, బాధితులు అధైర్యపడొద్దని భరోసానిచ్చారు. కార్యక్రమంలో బుర్ర కనకయ్యగౌడ్, సుదగోని శ్రీనివాస్, పార్నంది దుర్గయ్య, తాళ్లపల్లి కిరణ్ గౌడ్ జేజల సంపత్ గుంటి శ్రీనివాస్ పోట్ట శ్రీనివాస పోతుగంటి శ్రీనివాస్ తాళ్లపల్లి కొమురయ్య ఎండీ జాఫర్, రావుల కృష్ణగౌడ్, గుంటి మధుకర్ పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న ఎస్ఎల్ గౌడ్

రైతు వేదికలో చోరీ

శంకరపట్నం: కేశవపట్నం రైతువేదికలో చోరీ జరిగింది. ఆదివారం రాత్రి తాళాలు పగులగొట్టిన దొంగలు సౌండ్ బాక్సులు ఇతర సామాగ్రి ఎత్తుకెళ్లినట్లు వ్యవసాయ అధికారులు కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైతువేదికను పోలీసులు సోమవారం పరిశీలించి వివరాలు సేకరించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : ముండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రాములు - 9160083195
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899